అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



బొజ్జ యాదగిరిని సత్కరిస్తున్న దృశ్యం

మల్లాపూర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలని దళిత జనసమితి అధినేత, రాష్ట్ర చైర్మన్ బొజ్జ యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన దళితరత్న అవార్డు అందుకున్న సందర్భంగా మల్లాపూర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయనను సత్కరించారు. సంఘం అధ్యక్షుడు కర్రె శంకర్, పీజీ సుదర్శన్, తెలంగాణ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరసింహ, జితేందర్, మోహన్‌రావు, యాదగిరి, దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో– ఆర్డినేటర్ బొజ్జ రాకేష్, వెంకటప్రసాద్ తదితరులున్నారు.

ఈసీనగర్ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్

కుషాయిగూడ: ఈసీనగర్ అభివృద్ధికి కార్యాచరణను రూపొందిస్తున్నట్లు ఈసీనగర్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం జరిగిన సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈసీనగర్ కాలనీ అభివృద్ధి, అవసరాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించి, కాలనీ సమస్యలపై కార్యాచరణ రూపొందించారు. దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం లభించేలా కృషి చేస్తామని సొసైటీ అధ్యక్షుడు పేర్కొన్నారు. అందరి సహకారంతోనే ఈసీనగర్‌ను అభివృద్ధి చేసేందుకు పాటుపడతామన్నారు. ప్రధాన కార్యదర్శి ఎం. జగ్గారాజు, కోశాధికారి కాసుల ఇందిరాగౌడ్, బిక్షపతి, బాలయ్యగౌడ్, మల్లేష్, బాల్‌రెడ్డి, భానుకుమార్, సత్తిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

బోడుప్పల్: బొల్లిగూడెంలోని మహాలక్ష్మీనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఆయా కాలనీవాసులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. లోకేష్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, శ్రీధర్‌రెడ్డి, మధు, సతీష్, రాజునాయక్, నాగరాజు, రాజేష్, కుమార్, గణేష్ తదితరులున్నారు.

చర్లపల్లిలో అగ్నిప్రమాదం

రూ.60 లక్షల మేర ఆస్తినష్టం



ప్రమాదంలో కాలిపోయిన ముడిసరుకులు

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్–2లోని ద్విబాషీ బాపన్న ఆయుర్వేదం ప్రైవేటు లిమిటెడ్ పరిశ్రమ నుంచి ఆదివారం ఉదయం పొగలు రావడంతో స్థానికులు కంపెనీ యజమానికి చెప్పి, అనంతరం 101కు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని కిటికీలను తొలగించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఆయుర్వేద ఉత్పత్తుల తయారీ కోసం ముడి సరుకులు భద్రపరిచిన గోడౌన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.60 లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని, బాధితుడు రామారావు తెలిపాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అలరించిన భరత నాట్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అంజనా నాట్యాలయ బృందం గురువు సాయిశ్రీ శిష్య బృందంచే నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. నాట్య సుధా, పుష్పాంజలి, విష్ణుస్తుతి, పలుకే బంగారామాయేనా, ముద్దుగారే యశోద, అదిగో అల్లదిగో, ఇదిగో బద్రాద్రి తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు..!

600 చదరపు అడుగుల విస్తీర్ణం దాటితే..అంతే

- తొలి విడతలో ఎంపికైన వాటిలో బేస్‌మెంట్ పూర్తయింది 28 ఇళ్లే..
- రెండో విడతలో లబ్ధిదారుల ఎంపికపై కసరత్తు
- వచ్చే నెల 5 వరకు లబ్ధిదారుల తుది జాబితా



సాక్షి,సిటీబ్యూరో: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతంగా చేపట్టేలా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు కాగా, సంబంధించి లబ్ధిదారుల ఎంపికను మే 5 నాటికి పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే జనవరి 26న మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని లబ్ధిదారులను ఎంపిక చేశారు. మొదటి విడతలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 752 ఇళ్లు మంజూరు కాగా, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 308 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన చేశారు. ఇళ్ల నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. మిగిలిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు యుద్ధప్రాతిపదికన అధికార యంత్రాంగం ప్రభుత్వ నిబంధనల ప్రకారం కసరత్తు చేస్తోంది. పేదల్లో అతి పేదలకు ముందుగా ప్రాధాన్యం ఇచ్చి ఎంపిక చేయాలని యోచిస్తున్నారు. ఇళ్ల మంజూరు చేయడమే కాకుండా ఎంపికైన లబ్ధిదారులతో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా అవసరమైన సాయం అందించేందుకు మండలానికి ఒక బృందాన్ని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

తొలి విడతలో 28 ఇళ్లకు పూర్తయిన పునాది..

తొలివిడతలో ఎంపిక చేసిన వాటిలో 28 ఇళ్లకు బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయ్యింది. ఒక దశ విజయవంతంగా ముగియడంతో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారించి నిర్మాణ ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. లబ్ధిదారులే పునాది వరకు నిర్మించాక అధికారులు బిల్లింగ్ చేస్తే మంజూరైన మొత్తంలో ప్రభుత్వం తొలివిడతగా రూ.లక్షను వారి ఖాతాల్లో జమచేస్తోంది. పేదలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడం, బేసిమెంట్ వారే నిర్మించుకోవాలని నిబంధన పెట్టడంతో పలువురు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

రెండో విడత ఇళ్ల మంజూరుకు కసరత్తు..

రెండో విడత ఇళ్ల మంజూరుకు కసరత్తు ప్రారంభమైంది. ఇళ్ల కోసం ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాలు, పురపాలక సంఘాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలకు అందజేయగా, వారు పరిశీలించి, ఆ జాబితాను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియమించిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోని ఇందిరమ్మ కమిటీలకు అందజేశారు. ఈ కమిటీలు కూడా జాబితాపై మరోసారి విచారణ నిర్వహించి, ఎంపీడీవోలు, పురపాలక అధికారులు అప్పగించగా, వారు ఈ నెల 30 వరకు మరో సారి విచారణ చేపట్టనున్నారు. మే 5 వరకు తుది జాబితాను పోర్టల్‌లో మరోసారి విచారించి..జిల్లా ఇన్‌చార్జి మంత్రికి నివేదిస్తారు.

విస్తీర్ణం దాటితే...అనర్హతే..

నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నిబంధనలు పాటించకుంటే అనర్హులుగా గుర్తిస్తారు. సొంత ఇంటి స్థలం ఉన్న పేదలు 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో తమకు ఇష్టమొచ్చినట్లు ఇల్లు నిర్మించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5 లక్షల సాయం అందజేయనుంది. తొలిదశలో పునాది పూర్తయిన ఇంటి నిర్మాణాలకు మొదటి విడతగా రూ.లక్ష చొప్పున నిధులు విడుదల చేస్తారు. గృహ నిర్మాణశాఖ పునాది పూర్తయిన ఇళ్ల కొలతలు చేస్తుండటంతో..కొంత మంది లబ్ధిదారులు ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. వీరికి మొదటి విడతగా చెల్లించే రూ.లక్ష నిలిపివేశారు. 600 చదరపు అడుగుల స్థలం మించి నిర్మాణం చేపట్టిన వారు పేదలు కాదని, వారికి ఇందిరమ్మ పథకం వర్తించదని గృహనిర్మాణ శాఖ చెబుతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

ఎల్కతుర్తికి తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



ర్యాలీగా తరలివెళ్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు



బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు తరలిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ ప్రభుదాస్

మల్కాజిగిరి: ఎల్కతుర్తి జరుగుతున్న టీఆర్‌ఎస్ రజతోత్సవం సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మౌలాలి రైల్వే క్వార్టర్స్‌లో పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం కేక్‌కట్ చేసి ర్యాలీగా తరలివెళ్లారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిరెడ్డి, సబిత, సునీతాయాదవ్, నాయకులు జగదీష్‌గౌడ్, మురుగేష్, పరశురామిరెడ్డి, వెంకన్న, రాము యాదవ్, ఉపేందర్ తదితరులున్నారు.

కుషాయిగూడ: వరంగల్ బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం పెద్దఎత్తున తరలివెళ్లారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రధానరోడ్డులో ర్యాలీ నిర్వహించి బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రజతోత్సవసభకు తరలివెళ్లారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వంజరి ప్రవీణ్, గుమ్మడి జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: పేద, మధ్యతరగతి ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బొల్లిగూడెంకు చెందిన పోలిశెట్టి లూర్దుమేరీకి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.52 వేల చెక్కును ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వంగుప్తా, నేతలు దానగల్ల యాదగిరి, లోకేష్ తదితరులున్నారు.

ఉగ్రవాదులపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: కేంద్రప్రభుత్వం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాచారం ప్రధాన కార్యదర్శి గణేష్ అన్నారు. ఆదివారం నాచారంలో కశ్మీర్ పహల్గాం దాడిని ప్లకార్డులు ప్రదర్శించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కశ్మీర్ ఎల్‌ఓసీ ప్రాంతంలో సైనిక బలగాలను పెంచాలని అధునాతన ఆయుధాలతో గస్తీ చేపట్టాలని ఆ ప్రాంతాన్ని మొత్తం జల్లెడ పట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి ప్రభాకర్, సత్యనారాయణ, కనకయ్య, నాగభూషణం, వీరయ్య, కృష్ణ. కిరణ్, రవి, నరేష్ తదితరులున్నారు.



నాచారంలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సీఐటీయూ నేతలు

ఉచిత వైద్య శిబిరం



అల్వాల్‌లో వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

అల్వాల్: అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సిపాలి, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు సొందేశ్వర్, గురునాథరావు, రఘురాంశర్మ, లింగారావు, రాజసింహారెడ్డి, రామచంద్రరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రావు, పద్మాచారి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

పాలమి ఆసుపత్రి సహకారంతో ఆదివారం అల్వాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణబాబు హాజరై పరీక్షలు నిర్వహించుకున్న వారికి మందులు అందజేశారు. ధనలక్ష్మి, కుమారి, పద్మజ, శ్రీదేవి, జయశ్రీ, ఇంద్రారాణి, సుధాకర్, దినేష్, రాజారెడ్డి, రఘురాంరెడ్డి తదితరులున్నారు.

కానిస్టేబుళ్లకు పదోన్నతి

మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన బాల్‌సింగ్, వెంకటేశ్వరావులను ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అభినందించి పదోన్నతి బ్యాడ్జ్‌ను అందజేశారు. సునీల్, ఉపేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



అభినందిస్తున్న ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గూడురు శైలేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరై మాట్లాడారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, జిల్లా కో– కన్వీనర్ బ్రహ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు రవీంద్రసాగర్, డివిజన్ ప్రబారి సుమన్, ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్‌కుమార్, కేశవరం ఆంజనేయులు, యాదగిరి, సతీష్‌గౌడ్, రవిగంగాధర్, రాంచందర్, సుజాత, కిరణ్‌కుమార్‌రెడ్డి, సీతాలవిజయ్, వీరేష్, రాములునాయక్, దొడ్డి యాదగిరి, గణేష్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ జెండా మోసిన వారికే పదవులు

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి



ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఉప్పల్: పార్టీకోసం అహర్నిషలు పనిచేసి జెండా మోసిన వారికే పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్‌లో నిర్వహించిన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి అదిష్టానం ఆదేశాల మేరకు డివిజన్ బ్లాక్ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి పార్టీకి సేవ చేసిన వారికే సముచిత స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త, నేత ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషిచేయాలని కోరారు. కార్పొరేటర్లు రజితాపరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్ శివమణి, కో–ఆర్డినేటర్ పారిజాతరెడ్డి, రాష్ట్ర నాయకురాలు సునీతారావు, గంగుల లక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు. అంతకు ముందు కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించారు.


రోడ్డు కబ్జాపై ఫిర్యాదు



మాట్లాడుతున్న కాలనీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి

అల్వాల్: నేరెడ్‌మెట్ డివిజన్ మెహర్‌బాబా కాలనీలో 30 ఫీట్ల రోడ్డు కబ్జా చేసేందుకు పలువురు కుట్ర పన్నుతున్నారని, కాలనీ రోడ్లను ఆక్రమిస్తే సహించబోమని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. ఆదివారం కాలనీలో సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. 1988–1989లో అంజయ్యగౌడ్, చక్రపాణి, సుకీర్తి చేని లే అవుట్లను 3 జీపీఏ కింద సీతారామరావు ద్వారా విక్రయించారని, దీనిలో భాగంగానే టీఆర్‌కె.రావుకు గోమునింద్ర ట్రస్ట్ ద్వారా భూములు బహూకరించారన్నారు. మధుమతి ద్వారా మెహర్‌బాబా కాలనీలోని ప్లాట్ నెంబర్లు–81,82 గిఫ్ట్ డీడ్ ద్వారా అందించారని, ఇటీవల ప్లాట్ నెంబర్లు 81, 82 పరిధిలోని 30 ఫీట్ల రహదారిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే రెండుసార్లు రోడ్డు ఆక్రమణలను తొలగించారన్నారు. పలువురు వ్యక్తులు, రౌడీలతో కలిసి రాత్రికి రాత్రి వచ్చి కాలనీలోని రోడ్డును ఆక్రమించేందుకు యత్నించి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని, ఈ విషయంపై జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో ఎలాంటి కబ్జాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై హైడ్రాకు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. కోశాధికారి శేషు, శ్రీనివాస్, ప్రసాద్, రాజశేఖర్, చక్రధర్‌రావు, హరికిషన్, భాగ్యవతి, సరిత, జయశ్రీ తదితరులున్నారు.

గోశాలలో అన్న ప్రసాద వితరణ



రామంతాపూర్ : అమావాస్య సందర్భంగా స్థానిక పాండురంగస్వామి దేవాలయం గోశాల వద్ద జ్యోతిరావుపూలే సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆదివారం సేవా సంఘం నేతలు మాట్లాడుతూ.. అమావాస్య రోజు గోశాలలో గోవులను పూజించి అనంతరం అన్నప్రసాదం పెడితే పుణ్యఫలం లభిస్తుందన్నారు. సేవా సంఘం ప్రతినిధులు మహేందర్‌ముదిరాజ్, జగదీష్‌పటేల్, సురేష్‌ముదిరాజ్, నరసింహ, సురేష్ చారి, మల్లేష్‌యాదవ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోనని..

విద్యార్థి ఆత్మహత్య



సంజయ్ (ఫైల్)

అల్వాల్: పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోననే భయంతో ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురంలో నివసించే మల్లేష్, మంజుల దంపతులకు ఇద్దరు కుమారులు. కాగా భార్య ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. చిన్న కుమారుడు సంజయ్ (14) వర్గల్‌లోని ప్రభుత్వ బాలుర వసతిగృహంలో ఉంటూ పదోతరగతి చదువుతున్నాడు. సెలవులు రావడంతో వెంకటాపురంలోని ఇంటికి వచ్చారు. సోమవారం పదోతరగతి పరీక్ష ఫలితాలు వచ్చే అవకాశం ఉండటంతో తాను పరీక్షలు బాగా రాయలేదని, ఫెయిల్ అవుతానేమోననే భయంతో ఆదివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలు ఐకమత్యంగా ఉండాలి

- పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి
- శాంతి ర్యాలీ చేపడుతున్న ప్రజలు



కాప్రా: భారత పౌరులపై ఉగ్రవాదుల దాడి సహించరానిదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఈసీఐఎల్‌లోని పార్టీ కార్యాలయం నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఉప్పల్ మండలం పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సమయంలో దేశ ప్రజలు ఐక్యమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీపీఐ నేతలు ధర్మేంద్ర, బషీర్, రాజేందర్, బిక్షపతి, సత్యప్రసాద్, కృపాకర్ తదితరులున్నారు.


రామంతాపూర్: పహల్గాంలో ఉగ్రవాదుల చేతుల్లో మరణించినర వారికి సంతాపంగా ఆదివారం మేడ్చల్ జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లోని శివాజీ విగ్రహం నుంచి పబ్లిక్ స్కూల్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. తిరుమల్‌రెడ్డి, నాగరాజ్, అశోక్‌గుప్తా, రాజేంద్రగుప్తా, శ్రీనివాస్, హరిపాల్, శ్రీధర్, కిరణ్, రాజేశ్వర్, రవి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

కుషాయిగూడ: పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ ఆదివారం ఈసీఐఎల్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలో శాంతి, సమతా ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ ప్రభుదాస్, బీజేపీ హెచ్‌బీకాలనీ డివిజన్ అధ్యక్షుడు మునుగంటి రాంప్రదీప్, మల్లారెడ్డి, పద్మారెడ్డి, రవీందర్, రాజుగౌడ్, రజనీకాంత్‌రెడ్డి, గణేష్‌ముదిరాజ్, మల్లేష్‌గౌడ్, విజయ్‌గౌడ్, అంజి, వెంకట్, గిరి, మోహన్‌రెడ్డి, క్రాంతి, రణదేవ్, వెంకట్‌రెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ జవహర్‌నగర్‌లో ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించి, క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, ఉమేష్‌సింగ్, నారాయణ, జాన్, నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: ఉగ్రవాదాన్ని తుదముట్టించి పాకిస్తాన్‌కు శాశ్వత బుద్ధి చెప్పాలని, కాప్రా డివిజన్‌లోని పలు కాలనీవాసులు ర్యాలీ చేపట్టారు. సాయిలీలా ఎన్‌క్లేవ్, గ్రీన్‌పార్క్ ఎన్‌క్లేవ్, శాంతివిహార్, సాధనవిహార్ కాలనీవాసులు ఆదివారం శాంతి ప్రదర్శన చేపట్టారు. పాకిస్తాన్ ఉగ్రవాద కార్యకలాపాలు ధీటుగా ఎదుర్కోవాలని అమాయక ప్రజలను బలిగొంటున్న దాయాది దేశానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కశ్మీర్‌లో పర్యాటకరంగం అభివృద్ధితో ఆ ప్రాంతవాసులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతుంటే అది చూసి ఓర్వలేని పాకిస్తాన్ ఎలాగైనా భారత్‌లో శాంతిభద్రతలకు విఘాతం కల్గించాలనే ఉద్దేశంతో ఉగ్రదాడులకు తెగబడుతుందన్నారు.


సాక్షి, సిటీబ్యూరో: ఇటీవల జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఐక్యంగా నిలబడేందుకు శేషసాయినగర్ కాలనీ వాసులు శాంతి ర్యాలీని నిర్వహించారు.



కాప్రా డివిజన్‌లో శాంతి ప్రదర్శన చేపడుతున్న కాలనీవాసులు



కృష్ణానగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్



జవహర్‌నగర్ ర్యాలీలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్